

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 273 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 30, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# నిండా.. ముంచిన నీరు







ప్రకృతి ప్రళయతాండవం సృష్టించింది.. జాలి చూపని జల ప్రవాహం

ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజల్ని రక్షిస్తున్న రిస్క్యూ బృందాలు

లక్ష ఎకరాలకు పైన పంట నష్టం వాటిలినట్టు అంచనా..

ప్రణ నష్టం ఆర్థిక నష్టాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వం.. గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయాయి

దాదాపుగా ఒక్క కామారెడ్డి జిల్లాలోనే 55 చెరువులు గండి పడ్డట్టు సమాచారం

కామారెడ్డి జిల్లా అంతా అతలాకుతలమైపోయింది..

ప్రభుత్వ వ్యవస్థలోని అధికారులురా పోలీసుల సేవలు చూసి కండ్లు తెరవండి

జాతీయ ప్రధాన రహదారి గండి ఏర్పడి కొట్టుకుపోయింది రవాణా సౌకర్యాలు ఆగిపోయాయి

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని డాక్టర్ బరిగెల శివ ప్రభుత్వాన్ని కోరారు.ముంపు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన ప్రజలను రక్షించాలని పిలుపునిచ్చారు.ప్రకృతి ప్రళయతాండవం సృష్టించడంతో వరద ఉధృతి ఏర్పడి మొత్తంగా కలిపి 135 శాతం వర్షపాతం నమోదు చేయబడినట్లు వర్షపాత సూచన అధికారులు అంచనాకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అన్నారు.తీవ్రంగా జరిగిన నష్ట ప్రభావానికి గాను కేంద్ర ప్రభుత్వం ఉన్న పాటుగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం అత్యవసరంగా మారిపోయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతుండడం వర్షపాతంలో చిక్కుకుపోయిన,ఇరుక్కుపోయిన ప్రజలకు ఊరట లభిస్తుందన్నారు.బీభత్సమైన వర్షంతో ప్రజలు అల్లాడుతుండగా అన్ని రాజకీయ పార్టీలు అత్యవసరమైన సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలకు ఏమాత్రం తావివ్వకుండా ప్రజలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ప్రతిపక్షాలపై మెండుగా ఉందన్నారు.ఇండ్లపై కప్పుల వరకు చేరుకుపోయి ఉధృతంగా పారుతున్న వరద నీరును

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష



2

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ

ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్



2




## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది

జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి

తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

2

## తెలంగాణ మీడియాకు.. తీరని అవమానం

మీడియా ప్రతినిధుల నిషేధం.. ప్రభుత్వ కక్ష సాధింపులో భాగం

4వ పిల్లర్ను నీరుగారిస్తున్నారు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు అనుమతి ఇవ్వకపోవడం విడ్డూరం

ఆంధ్ర మీడియా తెలంగాణ అసెంబ్లీలో చలామణి

సొంత రాష్ట్రంలో తెలంగాణ మీడియా వాదులకు తీవ్ర అవమానం


ప్రజా పాలనకు అద్దం పట్టినట్టు.. కనిపిస్తున్న ప్రభుత్వ అనిచివేత

సుప్రీం కోర్ట్ నియమాలకు తూట్లు పొడుస్తున్న ప్రభుత్వాలు

రూల్స్ మారాయి అంటూ అసెంబ్లీ కమిటీ చైర్మన్ బెదిరింపులు

ప్రభుత్వ గొప్పతనంలో మీడియాను అనిచ్చివేయడం ఒకటి లాగా ఉంది

ప్రశ్నిస్తే అణచివేత ఇలాగే ఉంటది : డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ప్రశ్నిస్తే ప్రతిఫలం అణచివేతను ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోనికి రాకముందుకు ఇచ్చే హామీలకు,మాటలకు అధికారం వచ్చాక చేసే పనులకు,చేష్టలకు ఏ విధమైన పొంతన లేకుండా పోతుందని తెలియజేయడానికి నేడు అసెంబ్లీ సాక్షిగా మీడియా రంగానికి జరగబోతున్న అవమానమే ప్రధానమైనదిగా వివరించారు.ప్రధాన మీడియాలన్నీ ఆంధ్రకే సంబంధించినవని తెలిసినప్పటికీ ఆంధ్ర పెత్తనం తెలంగాణ అసెంబ్లీలో కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని దాని మూలంగానే తెలంగాణ మీడియాను అణిచివేసే విధంగా ఆంధ్ర మీడియా పెత్తందారులు ఏకంగా అసెంబ్లీకే అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడుతూ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అసెంబ్లీ మీడియా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రూపంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా అన్ని మీడియా ప్రతినిధులకు అనుమతులు ఇచ్చి ఉన్నపాటుగా రూల్స్ మారాయి అంటూ అనుమతులు తొలగిస్తున్నామంటూ తెలంగాణ మీడియా ప్రతినిధులకు తెలంగాణ మీడియా బ్యూరోలకు తెలంగాణ మీడియా ఎడిటర్లకు తెలంగాణ మీడియా సంస్థలకు అనుమతులు నిరాకరించడం బహుశా ప్రజా పాలనలో భాగమై ఉంటుందన్నారు.ఆంధ్ర మీడియాను భుజాన మోయడానికి ఎలాంటి ఆంక్షలు తెలపడం లేదు గాని తెలంగాణ మీడియాను అణిచివేయడానికి మాత్రం

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# నిండా.. ముంచిన నీరు

మొదటి పేజీ తరువాయి

తట్టుకోలేని గ్రామాలు కొట్టుకుపోతున్నాయన్నారు.ఒకవైపు ప్రజలను రక్షించడంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రిస్క్యూటీమ్స్ పోరాటపటిమను కనపరుస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.పోలీస్ శాఖ ఆర్మీ శాఖలు రంగంలోనికి దిగి మెడలోతు నీటిలో మునిగితేలుతూ ప్రజలను భుజస్కందాలపై మోస్తూ నీట మునిగిన ప్రాంతాల నుండి సురక్షితమైన ప్రాంతాలకు చేరుస్తున్నారన్నారు.పోలీస్ అధికారులకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలను ఏ విధంగా కాపాడాలో కామారెడ్డి మెదక్ పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రాంతాలను రక్షిస్తున్న విధానాన్ని దేశ ప్రజలంతా కళ్లారా చూస్తున్నారన్నారు.ఒక్కసారిగా ప్రకృతి విశ్వరూపం ప్రదర్శించి భారీ వర్షాన్ని కురిపించడంతో హైదరాబాద్ మెదక్ కామారెడ్డి మేడ్చల్ పెద్దపల్లి సిద్దిపేట యాదాద్రి రంగారెడ్డి సంగారెడ్డి నిజామాబాద్ జిల్లాలలో భారీ వర్షాలు నమోదైనట్లు ఇందులో ప్రధానంగా కామారెడ్డి మెదక్ నిజామాబాద్ జిల్లాలు పూర్తి వర్షంతో నిండిపోయినట్లు ప్రభుత్వం అంచనాలకు వస్తున్నారన్నారు. ప్రధానంగా కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం షేర్ శేఖర్ తండా రైల్వే ట్రాక్ పూర్తిగా కొట్టుకుపోయాయన్నారు.రోడ్లన్నీ చెల్లాచెదరైపోవడంతో జాతీయ స్థాయి రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయన్నారు. గ్రామ గ్రామాలే ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ప్రభుత్వ అధికారులకు ఏర్పడడం ప్రజల స్పందనలో 50 సంవత్సరాలుగా ఇంతటి భారీ వర్షాలు ఎన్నడూ చూడలేదని ప్రజలు తెలియజేస్తుండడం అత్యంత బాధాకరమన్నారు.44వజాతీయ రహదారి గండిపడి పూర్తిగా కొట్టుకుపోవడంతో రవాణా సౌకర్యాలకు అంతరాయాలు ఏర్పడి రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయన్నారు.మూడు రోజులపాటు ఆగకుండా కురుస్తున్న వర్షం పూర్తి మొత్తంలో 135 శాతం వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ ప్రభుత్వాలు అంచనా వేశారన్నారన్నారు.కామారెడ్డి లోని దిక్కునూరు దోమ కుంట రాజంపేట పాల్వంచ పిట్లం గాంధారి నాగిరెడ్డి పేట తాడ్వాయి నిజాంసాగర్ రామ్ రెడ్డి పల్లి మహమ్మద్ నగర్ పత్తి లాంటి గ్రామాలన్నీ భారీ వరదలకు నీట మునిగిపోయి ప్రమాద అంచుల్లో చిక్కుకొని ఉన్నాయన్నారు.పూర్తిగా దాదాపు 380 గ్రాములు నీట మునిగినట్లు ప్రభుత్వం అంచనాకు వస్తుండగా,ఎస్ఆర్డీఎఫ్, ఎన్డి ఆర్ఎఫ్ బృందాలు రిస్క్యూ చేసి ప్రజల కాపాడుతున్నాయన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించి నష్టంపై తక్షణమే పూర్తి నివేదిక సిద్ధపరచాలని అధికారులకు ఆదేశించడంతో పాటు ఉన్న పాటుగా నివేదికను కేంద్రానికి పంపించి రాష్ట్ర సహాయ నిధులతో పాటు కేంద్ర సహాయక నిధులను తెప్పించుకొని నష్టపోయిన జిల్లాలకు నష్టపోయిన గ్రామాలకు నష్టపోయిన ప్రాంతాలు అన్నిటిని ఉన్నపాటుగా పునర్నిర్మించుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించారు.ఎలాంటి ప్రమాద సమయంలోనైనా ప్రాణాలను రెస్క్యూ చేయగల బృందాలలో ప్రప్రధానంగా పోలీస్ శాఖ ఆర్మీ బృందాలు ముందు వరుసలో ఉంటాయని తెలపడానికి ప్రస్తుతం కుండపోత వర్షంలో మునిగిపోయిన జిల్లాల ప్రజల్ని కాపాడుతున్న పోలీస్ ఆర్మీ బృందాలను చూస్తుంటే అద్దం పట్టినట్టుగా అర్థమయిపోతుందన్నారు. అప్రమత్తమవుతున్న ప్రాంతాలనన్నింటిని వర్ష ఉధృత నీరు మరల ముంచివేయడంతో ప్రజలు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని జీవిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖను ఉన్నపాటుగా హెచ్చరించి అందుబాటులోనికి తీసుకొచ్చి ప్రజల ఆరోగ్యాలకు ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ బృందాలన్నీ ఒక్కసారిగా ప్రమాదాలు వాటిల్లిన ప్రాంతాలను సందర్శించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించడం అద్భుతమన్నారు.పోచారం ప్రాజెక్టు గండిపడటంతో చుట్టుపక్కల ప్రాంతాల్లోని గ్రామాలన్నీ నీట మునిగాయన్నారు.వరద ఉధృతికి బీబీపీపేట చెరువు పూర్తిగా గండి పడిందన్నారు సుమారుగా 55 చెరువులు గండి పడ్డట్లు చెరువుల మత్తల్లతో ఆయకట్టలు తెగిపోవడంతో ముంపు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేసి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు.మూడు జిల్లాలలో సుమారుగా లక్షకు పైన పంట నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనాకు వస్తుండగా అన్ని జిల్లాల కలెక్టర్లు పత్తి వరి సోయా పంటలలో ఎక్కువగా ఎంతో నష్టం జరిగినట్లు అంచనాకు వస్తున్నారన్నారు. వాటన్నిటి ఆధారాలను సేకరిస్తున్నారన్నారు.ప్రధానంగా ఎక్కువగా ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపడుతున్నప్పటికీ ఆర్థిక నష్టం మాత్రం ఊహించలేనంతగా, పసిగట్టలేనంతగా జరిగిపోయిందని దానివల్ల ప్రజలు ప్రభుత్వం బాధలో ఉన్నారన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలన్నీ ముంపు ప్రాంతాలను వ్యక్తిగతంగా సందర్శించాలని కోరారు.సంపన్నులంతా ముందుకొచ్చి సహాయపడాలని దాతల రూపంలో సహాయం ఎంతో ప్రాముఖ్యంగా మారిపోయిందన్నారు.వరద ఉధృతికి తట్టుకోలేక మునిగిపోయిన గ్రామాలు అన్నిటిని కొట్టుకుపోయిన గ్రామాలన్నిటిని పునర్నిర్మించుకోవడం కోసం ఇండ్లను కట్టుకోవడానికి పేద ప్రజలకు సహాయపడడంలో సంపన్నులంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహకరించాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు కనీస ధర్మంగా ముందు వరుసలో నిలిచి ఎక్కడికక్కడ నీట మునిగిన గ్రామాలను రక్షించుకోవడం కోసం ఆర్థిక సహాయాన్ని అందించి సహృదయ భావాలను కనపర్చాలన్నారు.మానవత్వం చాటడానికి పనికిరానోళ్లంతా పనికట్టుకొని విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల బాగోగులు పట్టించుకోలేని కేంద్ర ప్రభుత్వం ప్రాణాంతక స్థితిలోనికి దిగిపోయిన పట్టణాలను గ్రామాలను ప్రాంతాలను ప్రజల ప్రాణాలను ఉన్నపాటుగా రక్షించుకోవడానికి కావలసిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కనికరం చూపాలని తెలిపారు.ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుండడంతో దిక్కు వాల్చుకోవడానికి చోటు లేక దిగులు పడుతున్న పరిస్థితులు ఆయా జిల్లాలలో ఏర్పడ్డాయన్నారు.సీఎం దూర దృష్టి ప్రజల రక్షణను మెరుగుపరిచే విధంగా ఉంటుందని ఉన్నపాటుగా 'ప్రజా శ్రేయస్సుకు భంగం కలగడంతో ఆదుకునే నాథుడు లేక అల్లాడిపోతున్న ప్రజలను మొదటి జాబితాలో చేర్చి ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలని కోరారు.మనసుంటే మార్గం ఉంటుందని తోటి ప్రజలు కష్టాలలో తోటి ప్రజలు నష్టాలలో తోటి ప్రజలు ఇబ్బందులలో తోటి ప్రజలు ప్రాణనష్టంలో ఆర్థిక నష్టంలో మునిగిపోయి ఉంటుండగా కనీస సహాయం చేసి తోడ్పాటు అందించాలని అలాంటి వాళ్లను సమాజమే కాకుండా ప్రభుత్వాలు, ప్రజలు,ఎంతో గౌరవించుకుంటాయన్నారు.

# తెలంగాణ మీడియాకు తీరని అవమానం

మొదటి పేజీ తరువాయి

ఎక్కడా వెనుకాడడం లేదన్నారు.ప్రభుత్వాలు ప్రతిపక్షాలు బాహాబాహీగా వాదోపవాదనలు సుదీర్ఘమైన చర్చలు జరుపుకొనుటకు ఏర్పాటు చేసుకున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రస్తుతం ప్రజల అత్యవసర సమస్యలను తీర్చడం కోసం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలంగాణ మీడియా ప్రతినిధులు భావిస్తూ ఉంటుండగా అత్యంత విలువైన అసెంబ్లీ సమావేశాల సమాచారాన్ని తెలంగాణ ప్రజలకు చేరవేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న తెలంగాణ మీడియా ప్రతినిధులను అసెంబ్లీ సమావేశాలకు ఉన్నపాటిగా అనుమతించకపోవడం రాజకీయ కక్షలో భాగమేనన్నారు.సుప్రీంకోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ ఫోర్త్ ఎస్టేట్ పై జులుం ప్రదర్శిస్తే దేనికి మంచిదో ప్రభుత్వం పునసమీక్షించుకోవాలన్నారు. తెలంగాణ మీడియా ప్రతినిధులకు కన్నీళ్లను పరిచయం చేయాలని పరితపిస్తే తిరిగి తిరిగి వాళ్ళ కన్నీళ్ళకు క్షమాపణ చేసే రోజు తప్పకుండా వస్తుందని అలాంటి పనులకు పాల్పడుతున్న ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు.అధికారం, ప్రభుత్వం,పదవులు అన్నీ మన చేతిలో ఉన్నాయని సామాన్య బడుగు బలహీన బీద వర్గాలకు చెందిన మీడియా ప్రతినిధులను తొక్కి వేస్తూ అణచివేస్తూ నామరూపం లేకుండా చేస్తామని భావించడం ప్రభుత్వ గొప్పతనానికి అద్దం పట్టినట్లుగా కనిపిస్తుందని తెలంగాణ సామాన్య మీడియా ప్రతినిధులు వేదన పడుతున్నారన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన చదువుకుంటున్న రోజుల్లో మీడియా ప్రతినిధిగా పనిచేశాడన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం కొనసాగిస్తున్న సమయంలో జర్నలిస్టుగా పనిచేశాడన్న సంగతిని ప్రస్తుత అసెంబ్లీ మీడియా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పైబడుతున్నప్పటికీని ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న మీడియాను ఉక్కు పాదంతో తొక్కేసే ప్రయత్నం ప్రభుత్వాలకు ఎంతవరకు మేలు చేకూరుస్తుందో ఆలోచించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా జై భీమ్ భారాన్ని మోస్తున్న ఏకైక పత్రిక ఏకైక టీవి జై భీమ్ సంస్థనని అలాంటిది 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్న జై భీమ్ సంస్థ చైర్మన్ కు అసెంబ్లీ సమావేశాలకు అనుమతులు నిరాకరించడం తిరస్కరించడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వాల నుండి ఎలాంటి ప్రతిఫలాలు ఎలాంటి యాడ్స్ ఎలాంటి ఆర్థిక లావాదేవీలను ఆశించకుండా సొంత ఖర్చులతో మీడియాలో నడుపుకుంటున్న తెలంగాణ మీడియా ప్రతినిధులను కించపరచడం ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదన్నారు.అవన్నీ పొందుకుంటున్న ఆంధ్ర మీడియాకు మాత్రం పెద్దపీట వేస్తుండడం ప్రజా పాలనలో భాగమాని నిలదీశారు.ప్రభుత్వం ప్రజల మేలు కోరుకునే వాళ్లయితే తెలంగాణ మీడియా ప్రతినిధులను ఆంక్షలు లేకుండా అనుమతించి తీరాలని కోరినారు.ప్రభుత్వాలు మారుతున్న ప్రజల బతుకులు మారకపోవడానికి కారణమేందో తెలియజెప్పలేని ప్రభుత్వ ప్రతినిధులు ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజాసంక్షేమాలను అమలుపరచండని ప్రభుత్వాలను కోరుతున్న స్వచ్ఛమైన అచ్చమైన పుట్టినిల్లు లాంటి తెలంగాణ మీడియా ప్రతినిధులను అవమానపరచడం అనుమానించడం అందనంత దూరాన పెట్టడం ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు ఏమాత్రం సరికాదన్నారు.మీరు దూరం పెట్టినంత మాత్రాన ప్రజల గుండెలో నుండి ప్రజల మనసులో నుండి తెలంగాణ మీడియా ప్రతినిధుల విలువైన భావోద్వేగాలను తొలగించలేరన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఏమైతే హామీలు ఇచ్చిందో వాటిని నెరవేర్చాలని తెలంగాణ మీడియా ప్రతినిధులు ప్రభుత్వానికి సహకారకులుగా ప్రభుత్వానికి సూచన అభిప్రాయకులుగా ప్రభుత్వానికి చేదోడువాదోడుగా నిలుస్తూ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుండగా ఆంధ్ర మీడియా ప్రతినిధులు వ్యాపారాలు చేసుకుంటూ వేలకోట్ల ఆస్తులు సంపాదించుకొని తెలంగాణ మీడియానే కాకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా శాసించే స్థాయిలో ఏకంగా తెలంగాణ మీడియా ప్రతినిధులను అసెంబ్లీ ప్రాంగణానికి అసెంబ్లీ ఆవరణంలోనికి రాకుండా నియంత్రించగలుగుతున్నారంటే తెలంగాణ రాష్ట్ర పరిపాలన ఎవరి కోసమో ఎందుకోసమో ఎటు పోతుందో ఏమైపోతుందో ఎవరి పేరు చెప్పుకొని ఎవరిని అణిచివేస్తున్నారో గమనించవలసి ఉందంటూ సబలపైన ప్రజల మధ్యలో ఏమని హామీలిస్తు ఏం చేస్తున్నారో ఒక్కసారిగా గుండె మీద చేయి వేసుకొని ప్రశ్నించుకోవాలని కోరారు.మీరు వెలివేసినంత మాత్రాన జై భీమ్ నినాదం జై భీమ్ గొప్పతనం జై భీమ్ స్ఫూర్తి దేశ స్థాయిలో కాకుండా ప్రపంచ స్థాయిలో ఎప్పుడో చేరిపోయిందన్నారు. పలువురు ప్రధాన తెలంగాణ మీడియా ప్రతినిధులను అసెంబ్లీ ఆవరణంలో అడుగుపెట్టకుండా నియంత్రించిన ఆంధ్ర మీడియా ప్రతినిధులు ఆంధ్ర రాజకీయ తొత్తులు తెలంగాణ రాష్ట్రంలో ఇంకా పాతుకపోయారన్న సంగతి ఇప్పటికైనా తెలంగాణ వాదులు తెలంగాణ రాజకీయ నాయకులు తెలంగాణ ప్రతిపక్ష నాయకులు తెలంగాణ ప్రజలు తెలంగాణ మేధావులు తెలంగాణ నిరుద్యోగులు తెలంగాణ ఉద్యోగులు గమనించాలని కోరారు. ఒక్కొక్కరిగా మొదలైన అణిచివేత ఎటువైపు దారితీస్తుందో ఆలోచించాలని తెలంగాణ ప్రజల్ని కోరినారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**
**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**

**హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.



# జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

**రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది**
**జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి**
**తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్) :**

రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

**అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్**
**విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్) :**

పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేములు శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ కృషికి ఫలితం

**సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ లో ఉద్యోగుల నియమిస్తూ కేంద్రం గ్రీన్ సిగ్నల్**
**పలుమార్లు కేంద్రమంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీ**
**ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు**



**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుంది. దీని కోసం చాలా కాలంగా కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రయత్నాలు ఫలించాయి. వరంగల్‌లో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది ఏర్పాటు కోసం ఎంపీ డా.కడియం కావ్య నిరంతరం కేంద్ర మంత్రులను కలసి పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుందని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది వెంటనే నియమించాలని కేంద్రమంత్రిని కలసి కోరినట్లు ఎంపీ తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వెల్ నెస్ సెంటర్‌లో సిబ్బంది నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి వెల్ నెస్ సెంటర్ లో 13 మంది ఉద్యోగులు ఉంటారని, వీరిలో డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్టులు, అటెండెంట్లు, ఇతర సిబ్బంది ఉంటారని తెలియజేసారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు చికిత్స కోసం హైదరాబాద్‌కి వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు వరంగల్‌లోనే వైద్య సదుపాయం అందుబాటులోకి రానుందని ఎంపీ స్పష్టం చేసారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది మరింత ఉపయోగపడుతుందని తెలిపారు. వరంగల్ తో పాటు దేశవ్యాప్తంగా కొత్తగా 22 సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం 286 పోస్టులు గాను మొదటి దశలో 88 పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగింది.

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

**ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్):రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు- నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు- మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు-) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ టీ-÷-వట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

## నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్):ం**

బిజెపికి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించలేకపోయారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

**ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు**

**హైదరాబాద్,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు. ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లి÷-లఫై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి గల్లీలో భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు- చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. ఇక ఈ నిమజ్జనం నేపథ్యంలో నగరంలో పోలీసులు భద్రతతోపాటు- నిఘాను పటిష్టం చేశారు. ఈ నిమజ్జనానికి తరలివచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు- చేశారు.

## బాలలపై జరుగుతున్న అక్రమ రవాణా, దుశ్చర్యల నివారణలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ వరంగల్**

బాలల రక్షణ- విద్యార్థుల సురక్షిత భవిష్యత్తు లక్ష్యంగా శుక్రవారం శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిఘా, ప్రేమతో కూడిన గమనిక విద్యార్థులను అనేక ముప్పుల నుండి రక్షించగలదని చెప్పారు. ప్రతి బాలుడు సురక్షిత వాతావరణం లో చదివే హక్కు కలిగి ఉంటాడని, శారీరక మానసిక, భావోద్వేగాల నుండి పిల్లలను రక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి విద్యార్థికి 1098 చైల్డ్ లైన్ నెంబర్ తెలిసి ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి ఆహార పదార్థాలు, వస్తువులు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, శారీరక మానసిక హింస నుండి కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లలను బలవంతంగా లేదా మోసం చేసి పనిచేయించడం, బాల్యవివాహాలు చేయడం, బిక్షాటన, అక్రమ దత్తత వంటి అంశాలు ఎక్కడా కనిపించిన సంబదిత హెల్ప్ లైన్ సెంటర్, పోలీస్ స్టేషన్ కు వెంటనే తెలియపరచాలని తెలిపారు. బాలల అక్రమ రవాణా నివారణకై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో చైల్డ్ సేఫ్టీ క్లబ్బు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్ ఉజ్వల, ఎన్జీవోలు సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఇంటికో ఇంకుడుగుంత






**అప్పుడే తీరుతుంది భూగర్భ జలాల చింత**
**వరద కట్టడి కూడా సాధ్యమన్న హైడ్రా సదస్సు**

**జైభీమ్ న్యూస్ హైదరాబాద్**

ఇంకుడుగుంతల ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాల్సినవసరం ఉందని హైడ్రా నిర్వహించిన సదస్సు అభిప్రాయ పడింది. వర్షాకాలం వరద, వేసవి కాలం నీటి ఎద్దడి నివరణే కాకుండా.. నాణ్యమైన నీటిని అందించడానికి ఇంకుడుగుంతలు దోహద పడతాయని పేర్కొంది. ఇంకుడుగుంతలతో వరద నివారణ, భూగర్భ జలాల పెంపు అనే అంశంపై హైడ్రా కార్యాలయంలో శుక్రవారం జరిగిన సదస్సులో పలు విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని అభిప్రాయాలను వెల్లడించారు. నగరానికి తాగు నీటి కొరత లేకపోవడంతో పాటు.. ఉచితంగా తాగు నీరందించడంపై ఎవ్వరూ ఈ అంశంపై దృష్టి పెట్టడంలేదనే అభిప్రాయానికి వచ్చారు. ఈ ఏడాది వేసవిలో బెంగళూరు అంతటి తీవ్రమైన నీటి ఎద్దడిని హైదరాబాద్ ఎదుర్కోకపోయినా.. చాలా ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే మే నెలాఖరు నుంచే వర్షాలు పడడంతో హైదరాబాద్‌లో నీటి ఎద్దడి తీవ్రత అంత ప్రభావం చూపలేదని అన్నారు.

**ఇంకుడుగుంతల ఆవస్యకతను చెప్పాలి...**

ఇంకుడుగుంతల ఆవస్యకతను ప్రజలకు వివరించాల్సినవసరం ఉందని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ సూచించారు. ప్రజల్లో అవగాహన వస్తే.. అమలు చేయడం ఎంతో సులభమని పేర్కొన్నారు. ఉదాహరణకు హైడ్రా చర్యలతో చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌పై నగరప్రజలందరికీ అవగాహన వచ్చిందని.. చెరువుల చెంత ప్లాట్లు, ఫ్లాట్‌లు కొనాలంటే ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకుంటున్నారన్నారు. నగరంలోని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరి సూచనలను పరిగణనలోకి తీసుకుని.. అవసరమైతే తాజా పరిస్థితులను దృష్టిలోపెట్టుకుని ప్రణాళికలు మార్చుకోవాల్సి ఉంటుందని హైడ్రా కమిషనర్ సూచించారు. గేటెడ్ కమ్యూనిటీలు, పెద్ద ఆవరణలున్న కార్యాలయాలు, విశ్వవిద్యాలయాలతో తొలుత మొదలు పెట్టి.. తర్వాత అందరూ ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. అలాగే బాగా వాటర్ ప్రోబ్లం ఉండే ప్రాంతాల నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించి ఫలితాలను ప్రజలకు చూపించాలన్నారు. చెరువుల పునరుద్ధరణలో ఆదిలో ఇబ్బందులు పడినా.. ఇప్పుడిప్పుడే వాటి ఫలితాలను చూసి ప్రజలు స్వాగతిస్తున్న విషయాన్ని హైడ్రా కమిషనర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**నీరు ఇంకే మార్గమే లేకుండా పోతోంది...**

పైన రూఫ్ ఉంది.. కింద సిమ్మెంట్ రోడ్డు ఉంది.. వర్షపు నీరు ఇంకడానికి అవకాశమే లేకుండా కాంక్రీట్ మైమవుతోందని పలువురు వక్తలు వాపోయారు. వర్షం నుంచి వచ్చే లీటరు నీటిలో కేవలం 2 శాతమే నగరంలో ఇంకుతోందని.. మిగతా 98 శాతం రహదారులను ముంచెత్తుతోందన్నారు. వాల్టా చట్టం, ఇంకుడు గుంత లేకపోతే ఇల్లు, అపార్టుమెంట్ నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకూడదనే నిబంధనలున్నా.. అవేవీ అమలు కావడంలేదని పేర్కొన్నారు. నగరంలో సగానికి పైగా ఎండిపోయిన బోరు బావులున్నాయని ముందుగా వాటి చెంత ఇంకుడుగుంతలు తవ్వి.. వాటి ద్వారా భూగర్భ జలాలను పెంపొందిచవచ్చనని పలువురు సూచించారు. ఇంటి పైకప్పుతో పాటు.. ఆవరణలో పడిన వర్షాన్ని భూగర్భంలోకి పంపగలిగితే.. వర్షపు నీరు రహదారులను ముంచెత్తదని అన్నారు. ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే ఇంటి నిర్మాణానికి నష్టం అనే అపోహలు కూడా ఉన్నాయని వాటిని పారదోలేలా వీటి నిర్మాణం జరగాలని సూచించారు. 2024తో పోల్చితే నగరంలో ఈ ఏడాది వేసవి కాలంలో 30 శాతం వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరిగిందని జలమండలికి చెందిన గ్రౌండ్ వాటర్ విభాగం సంచాలకులు సత్యానారాయణ తెలిపారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, హైడ్రా అదనపు కమిషనర్ ఎన్ అశోక్ కుమార్ , పర్యావరణ వేత్త బీవీ సుబ్బారావు, ఎన్‌జీఆర్ ఐ సీనియర్ శాస్త్రవేత్త డా. సక్రం గుగులోతు , జీహెచ్ ఎంసీ అడిషనల్ సీపీ వెంకన్న, గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ డైరెక్టర్ కె. లక్ష్మణ్, డిప్యూటీ సిటీ ప్లానర్ స్వప్న రెడ్డి, ఇక్రిసాట్‌లో పని చేసిన శాస్త్రవేత్త మురళి శర్మ, శ్మరణ్ ఎన్‌జీవో వై. సుభాష్ రెడ్డితో పాటు.. వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# విద్యార్థులు ఎటువంటి ఆకర్షణలకు లోనుకాకుండా లక్ష్యంపై దృష్టి పెట్టాలి



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

విద్యార్థి కి చదువు మాత్రమే ప్రధమ ప్రాధన్యం కావాలి" అని సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) డైరెక్టర్ డాక్టర్ ఆర్.మేఘనా రావు అన్నారు, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఓరియంటేషన్ కార్యక్రమ ముగింపు సెషన్ లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, విద్యార్థులు ఎటువంటి ఆకర్షణలకు లోను కాకుండా లక్ష్యం పై దృష్టి ఉండాలి అన్నారు, ఆరోగ్యం, ఆహార్యం, బాషా, విలువలు, నైతికత ఒక వ్యక్తిని వ్యక్తీకరిస్తాయి అన్నారు, అదే విధంగా అసిస్టెంట్ డైరెక్టర్ (టెలికాం) ఐ.ఈ.ఎస్. అధికారి చింతల రమేష్ కెరీర్ గైడెన్స్ పై వివరాలు ఇచ్చారు, ఇంజనీరింగ్ తరువాత ప్రభుత్వ రంగంలో, ఇతర విభాగాల్లో ఉన్న అవకాశాలు, వాటిని చేరుకునే విధానం తెలియచేసారు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ మాట్లాడుతూ రేపటి నుంచి తరగతులు యధావిధిగా జరుగుతాయి అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ సుమలత, డాక్టర్ కల్పన, డాక్టర్ ఆర్.డి. ప్రసాద్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవార్చబడుతుంది: కే.యూ వి.సి ఆచార్య ప్రతాప్ రెడ్డి





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కే.యూ స్పోర్ట్స్ బోర్డు లో హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కే.యూ వి.సి ఆచార్య ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ శారీరక శక్తి తో మానసిక శక్తి" అని అన్నారు అన్నారు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య అద్యక్షతన, స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణం లో భారతదేశపు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి "నేషనల్ స్పోర్ట్స్ డే" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని క్రీడా కారులను ఉద్దేశించి ప్రసంగించారు, ఆరోగ్యకరమైన యువత దేశానికి సంపద, నిజమైన ఆస్థి అన్నారు, క్రీడల ద్వార ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది అన్నారు, శారీరికంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి అన్నారు, యువత మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు, ఈ కార్యక్రమం లో విద్యార్థులు చేత స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య నేషనల్ స్పోర్ట్స్ డే ప్రతిజ్ఞ చేపించారు, ఒలింపిక్ టార్చ్ కు పూలమాలలు వేసారు, మేజర్ ధ్యాన్ చంద్ జయంతి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, ఈ కార్యక్రమం లో కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్ తో పలువురు పాల్గొన్నారు.

## ఎస్.బి.ఎచ్ బ్యాంక్ వెనకాల ఉన్న క్రిస్టియన్ స్మశాన వాటిక పడహారి గోడను నిర్మించాలి

**ప్రజలకి అన్ని రకాల సౌకర్యంగా ఉండే విధంగా అభివృద్ధి చేయాలి**
**సి.పి.ఎం డిమాండ్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటి నుండి గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ డివిజన్ లోని సమస్యల పరిష్కారం కోరుతూ ప్రతి డివిజన్ లోని సర్వే బృందం పర్యటిస్తూ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాలసముద్రం ఎస్బిహెచ్ బ్యాంక్ వెనకాల ఉన్న క్రిస్టియన్ స్మశాన వాటిక మరియు నగరంలోని స్మశాన వాటికల పరిస్థితిని గూర్చి 30 డివిజన్ ఇంచార్జ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ మాట్లాడుతూ నగరం నడి ఒడ్డు మీద జడ్పీ పక్కన ,కాలోజీ సెంటర్, ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్టర్లు, అనేకమంది సుమారుగా రెండువేల పైచిలుకు రద్దీగా ఉండే ప్రాంతంలో కనీసం క్రిస్టియన్ స్మశాన వాటిక పడహరి గోడ లేకపోవడం వలన ప్రక్కనే మూత్రం పోస్తు కాలుష్యానికి శానిటేషన్ సమస్యకి కారణం అవుతున్న అధికారులు పట్టించుకునే పాపాన పోలేదు అని ఆయన విమర్శ చేశారు. అంతేకాకుండా గతంలో కూడా స్మశాన వాటికల అభివృద్ధి పేరుతో నిధులు కేటాయించిన ఇప్పటికీ అభివృద్ధి చేయకపోవడం స్మశాన వాటికలో చనిపోయిన వ్యక్తి బంధువులు తాలుకు ఇతరులు కనీసం కాలకృత్యాలు తీసుకోవడం కోసం కూడా బాత్రూమ్స్, వెయిటింగ్ హాలు, లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని స్మశాన వాటికల మీద కూడా జీఎస్టీ వేసే ఈ ప్రభుత్వాలు అభివృద్ధి ఎందుకు చేయడం లేదు అని ఆయన కోరారు. ఇప్పటికైనా నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న అనేక రకాల అభివృద్ధి పేరుతో వస్తున్న నిధులను దుర్వినియోగం కాకుండా ప్రజలకి సౌకర్యవంతంగా ఉండే స్మశాన వాటికలుగా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తులో ప్రజలందరినీ సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని మాట్లాడారు ఈ యొక్క కార్యక్రమంలో హనుమకొండ సౌత్ మండల నాయకులు దూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య, శ్రీకాంత్, బొమ్మ కంటి రాజు, శనిగరం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అవకాశం

**బిఆర్ఎస్ వినతిపై ఆది శ్రీనివాస్ ఎద్దేవా**

**హైదరాబాద్,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్) :**

అసెంబ్లీలో కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి కోరడాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. గతంలో అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ శాసనసభా పక్షం అడిగితే పట్టించుకోలేదని ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పీసీ ఘోష్ కమిషన్‌పై అసెంబ్లీలో చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుందని ఆ పార్టీ నేతలు భయపడు తున్నారని అన్నారు. కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ తానేనని కేసీఆర్ చెప్పుకొన్నారు. అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి గొప్పలకు పోయారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ హయాంలో కట్టారు.. వారి హయాంలోనే కూలిపోయింది. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రజల ముందు ఉంచడానికి అసెంబ్లీలో చర్చకు పెడుతున్నాం. ఆ నివేదికను ఆపాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టుకు వెళ్లి భంగపడింది. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడంతో తెలంగాణ ప్రతిష్ఠ గంగలో కలిసిపోయింది. మామ, అల్లుడు నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండి ఏం సాధించారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే ప్రజలు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన ఇంజినీర్ల వద్ద ఏసీబీ రూ.వందల కోట్లు- పట్టు-కుంది. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా మా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తోంది. భారత రాష్ట్ర సమితి అసెంబ్లీలో అన్ని విషయాలు చెప్పుకోవచ్చని ఆది శ్రీనివాస్ అన్నారు.

## గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితా

**ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 30నాటికి తెలియజేయాలి**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉన్నాయని, గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం ప్రదర్శించామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాపై గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలో ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో ఈనెల 30వ తేదీన మండల స్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాల స్వీకరణ పూర్తి చేసి తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల రెండవ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఓటర్లు 3,70,867 ఉన్నారని, 1986 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలతోపాటు మున్సిపల్ పరిధిలో ఓటు ఉన్నవారిని గుర్తించి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించాలని కోరుతూ ఆ జాబితాను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి, కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, తదితరులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, ఇండ్ల నాగేశ్వరరావు, నిశాంత్, ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, ఎండి. నేహాల్, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, కొట్టె ఏసోబు, మణి, తదితరులు పాల్గొన్నారు.



## కే.యూ స్పోర్ట్స్ హాస్టల్‌కు మేజర్ ధ్యాన్ చంద్ హాస్టల్‌గా నామకరణం






**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

భారతదేశపు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ హాస్టల్‌కు "మేజర్ ధ్యాన్ చంద్ స్పోర్ట్స్ హాస్టల్" నామకరణం చేసినట్టు ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ తెలిపారు, ఆగష్టు 29 మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా, వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అద్యక్షతన నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమం లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి రిబ్బన్ కట్ చేసినట్టు తెలిపారు, మొత్తం 20 రూమ్ లు, 100 మంది వ్యాయమ విద్య విద్యార్థులు కు వసతి కలిగి ఉంది అని ఆచార్య మనోహర్ తెలిపారు, ఈ కార్యక్రమం లో హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్ తో పలువురు పాల్గొన్నారు.

## ఏడుపాయల వద్ద వరద ఉధృతి

**భక్తులు రాకుండా హెచ్చరికలు జారీ**

**మెదక్,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్) :**

ప్రముఖ దేవాలయం ఏడుపాయల టెంపుల్ వద్ద వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వరదనీరు దేవాలయం పైవరకు చేరుకుంది. వరద పొటెత్తడంతో దేవాలయం వైపు భక్తులు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కుండపోత వానలు పడుతున్నాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కామారెడ్డి పట్టణం వరదల్లో చిక్కుకుంది. జిల్లాల్లోని పలు గ్రామాలు, తండాలను వరద ప్రవాహం ముంచెత్తింది. దీంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం




### సత్ప్రవర్తన క్రమశిక్షణ క్రీడలతోనే సాధ్యం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

క్రీడలతోనే సత్ప్రవర్తన సాధ్యమని జనగామ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజీ లో నెహ్రూ యువ కేంద్రం మై భారత్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని భారత హాకీ దిగ్గజం మాంత్రికుడు శ్రీ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో మనం క్రీడాకారులమంతా విశ్వవేదికలపై భారత ఖ్యాతిని చాటాలని కోరుకుంటూ జాతీయ క్రీడ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడా పోటీలను ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో ప్రయాణించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. పూర్వం తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి మళ్లించి మందలించే ప్రయత్నం చేయలన్నారు. పాఠశాలల్లో గురువులు విద్యార్థుల పట్ల కొంత భయం చెప్పి అవసరమైతే దండించి సన్మార్గంలో పెట్టి పెద్దల పట్ల గౌరవభావంగా మెలిగేందుకు కృషి చేసేవారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు తల్లిదండ్రులు కల్పించకపోవడం వల్ల చిన్నతనం నుండి క్రమశిక్షణ కొరవడి సమాజానికి విఘాతం కలిగించే యువ శక్తులుగా తయారవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సత్ప్రవర్తన కలిగిన యువకులుగా తీర్చిదిద్దేందుకు గురువులతో సమన్వయం చేసుకునేవిధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం పూర్వపు క్రీడోత్సవాల ఆర్గనైజర్ మంద రాజేష్, పిడి కిషన్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, జూనియర్ ప్రిన్సిపల్ రవీందర్,స్టాఫ్ ప్రెసిడెంట్ కే.వేణుమాధవ్ రావు, ఫుట్బాల్ కోచ్ లింగయ్య నాయక్, పిటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం





### సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ. శ్రీనివాస్ రావు

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓ, అపిలేట్ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్‌లు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్లు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఓకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టిఐ కేసులో పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టి కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతోందని అన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం వీడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు. పారదర్శకత జవాబుదారీతనంతో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు , ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలని సూచించారు. జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేలా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు . ఆర్టీఐ యాక్ట్ లో 31 సెక్షన్లు 6 చాప్టర్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు నిబంధనలకు లోబడి సమాచారం అందించాలని తెలిపారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి అపరిష్కృతంగా ఉన్న ఆర్టిఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సమాచార హక్కు చట్టంపై పిఐఓ, జిల్లా ఆధికారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కరణ, పెండింగ్ గురించి తెలుసుకొని, పిఐఓ, అధికారుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్లను వరంగల్ ప్రఖ్యాతి గాంచిన చేనేత దర్రి బహుకరించి శాలువ, మెమెంటోలతో సన్మానించారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డిసిపి షేక్ సలిమ, అంకిత్ కుమార్ లు శాలువలతో సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్లు విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) లోజాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యం అధికంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎంపీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడా కారులను ప్రోత్సహిస్తుందన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు క్రీడా పాఠశాలతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం మంజూరు రాబోతుందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లలో పిల్లలకు అకడమిక్ విద్య అందడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని ఎంపీ స్పష్టం చేసారు. భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే ఛాన్స్ కూడా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కే.యూలో గిడుగు రామ్మూర్తి జయంతి




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడిగా రామ్మూర్తి సాహిత్య సేవను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ మామిడి లింగయ్య చేశారు. నేడు మనం చదువుకుంటున్న భాషలోకి పాఠ్యపుస్తకాలను సాహిత్యం రావడానికి మూల కారకుడైన గిడుగు సేవను కొనియాడారు, గ్రంథస్థమైన భాష నుంచి ప్రజల భాషలో పాఠశాలలో కళాశాలలో వ్యవహారిక భాష పాఠ్యపుస్తకాలుగా చేయడంలో గిడుగు కృషి కనబడుతుంది. ఈరోజు తెలుగు భాషకు అనేక అవరోధాలు కల్పిస్తున్న ప్రతి ఒక్కరూ గిడుగు రామ్మూర్తి స్ఫూర్తితోభాషా ఉద్యమకారులుగా తయారు కావాలి. ఇంటర్ డిగ్రీలో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. మాతృభాష ను నేటి విద్యా విధానానికి అనుగుణంగా మార్పు చేయాలి అని పాలక మండల సభ్యులు డాక్టర్ చిరా రాజు మాట్లాడారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్రె సదాశివ్, దామోదర్. జట్టి రాజేందర్. ప్రశాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముసాయిదా జాబితాల్లో తప్పులు... కె రాజిరెడ్డి

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**



దోమ గ్రామపంచాయతిలో వార్డ్ వైస్ డిస్ప్లే చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాల్లో అన్ని తప్పులే జరిగాయి అని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మీడియాకు ఒక ప్రకటన ద్వారా దోమ గ్రామపంచాయతీ పరిధిలోని తమ నివాసం ఉండే ఆరవ వార్డ్ ఓటర్ లిస్ట ను పరిశీలించగా, వార్డ్ మధ్యలో ఉన్న నివాస గృహలకు చెందిన దాదాపు 80 ఓట్లు ఇతర వార్డులో వచ్చాయి, అలాగే మరో రెండు వార్డులు ఏడు నాలుగు వార్డుల ఓటర్ లిస్ట్ లు పరిశీలించగా దూరంగా ఉండే ఇళ్ల ఓటర్లను చేర్చారు. ఈ విషయంను ఎంపీడీఓ గామ్య పంచాయతీ కార్యదర్శి ద్రుష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఒక వార్డ్ లో చేసిన తప్పుతో గ్రామపంచాయతి ఓటర్ లిస్ట్ లు మొత్తం తప్పుగా చేసారు. ఈ విషయం పై అధికారులు స్పందించి పాత వార్డుల వారిగానే పెరిగిన ఓటర్ల తో ఇళ్ళు ఉన్న చోటనే అదే వార్డ్ లో ఓటు వేసుకునేలా అవకాశం కల్పించాలని రాజిరెడ్డి ఎంపీడీఓ ను కోరారు. ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా కొత్త ఓటర్ల ను చేర్పించడం చనిపోయిన వారిని డిలీట్ చేయడం డబల్ ఓట్లను గుర్తించడం శాశ్వతంగా వెళ్లిన ఓటర్లను గర్తించి వారి అనుమతి తో వారి ఓట్లను తొలిగించడం వంటి పని నీ బీఎల్ఓ లతో చేయించే పర్యవేక్షణ అధికారి తప్పిదాల వల్ల దోమ గ్రామపంచాయతి ఓటర్ల జాబితా తప్పుల తడక గా మారిందని రాజిరెడ్డి పేర్కొన్నారు. నివాసం ఉండే చోటా ఓటర్ ఆ వార్డులో ఓటు వేసుకునే పరిస్థితి కల్పించని దుస్థితి లో ఓటర్లు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేసారు. పక్క గ్రామపంచాయతీ లో మృతి చెందిన ఓటరు కూడా దోమ వార్డ్ లో ఓటరు గా నమోదు అయ్యారు ఓటర్లు అందరు తమ ఓటు తమ వార్డ్ లో ఉందా లేదో చూసుకోవడానికి విస్తృత ప్రచారం చేయాలనీ రాజిరెడ్డి కోరారు.

## ఓటర్ జాబితాలోఅభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలి

**జై భీమ్ న్యూస్ వరంగల్**



జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం కలెక్టర్ సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 317 గ్రామ పంచాయతీల పరిధిలోని 2754 వార్డులలో 3,83,736 ఓటర్లతో డ్రాఫ్ట్? ఓటర్ జాబితా ఆగస్టు 28న (గురువారం) విడుదల చేశామని చెప్పారు. జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోపు తెలియజేయాలని, 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2754 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేశామని, వీటిపై అభ్యంతరాలను ఈనెల 30 లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఐ ఎన్ సి నిహాల్, బిజెపి హరిశంకర్, నిశాంత్, బీఎస్పీ మనీ, సిపిఐ (ఎం) రంగయ్య, ఆల్ ఇండియా మజిలీస్ ఎం. ఏ. సుబాన్, టిడిపి లక్ష్మణ్, వైఎస్సార్ సిపి రజినీకాంత్ తదుతరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# 32కేజీల గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన జిఆర్పి కాజిపేట్ పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈ నెల 28న సుమారు 16.40 గంటలకు ఎం అభినవ్, ఎస్ఐఆర్పి కాజీపేట ఆర్.పి.ఎస్ తన యొక్క సిబ్బందితో ట్రైన్స్, ఫ్లాట్ ఫార్మ్ లను చెక్ చేస్తూ సుమారు 18:45 గంటలకు వారు ప్లాట్ఫారం నెంబర్ వన్ లిఫ్ట్ వద్దకు చేరుకొనగా వారిని చూసి ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కదులుచుండగా వారిని పట్టుకుని ప్రశ్నించగా వారు ఏ1) ధరమ్‌దీర్ నాయక్, ఏ2) రామ బెహెరా, ఏ3) నమిత బెహెరా నిందితులు ఏ1 నుండి ఏ3 వరకు ఒడిశా రాష్ట్రంలోని చత్రపూర్ నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోని దాదర్‌కు గంజాయిను రవాణా చేస్తూ రైలు నంబర్. 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ప్రయాణంలో వారు కాజీపేట రైల్వే స్టేషన్ చేరుకున్నారు. వారు గంజాయి ట్రాన్స్పోర్ట్ చేస్తున్నామని చెప్పగా వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో ముగ్గురు వ్యక్తుల వద్ద గల రెండు లగేజ్ బ్యాగులను పరిశీలించి చూడగా ఒకటి ఎరుపు కలర్ మరొకటి ఆకుపచ్చ కలర్ లగేజ్ బ్యాగులు కలవు. అట్టి బ్యాగులను పంచుల సమక్షంలో ఓపెన్ చేసి చూడగా అందులో ప్రతి బ్యాగులో ఎనిమిది బ్రౌన్ టేపు చుట్టినటువంటి ప్యాకెట్స్ మొత్తం 16 ప్యాకెట్స్ కలవు. వెంటనే ఎస్ఐ గంజాయికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ కిట్టు తన యొక్క సిబ్బంది ద్వారా తెప్పించుకొని వాటిని పంచుల సమక్షంలో ఓపెన్ చేసి వేటి చూడగా ప్రతి బ్రౌన్ టేపు చుట్టినటువంటి కవర్ ఒక్కొక్కటి రెండు కేజీల చొప్పున మొత్తం 32 కేజీలు వాటి విలువ సుమారు 16 లక్షలు కలదు. వెంటనే ఎస్ఐ నేరస్థుల యొక్క పంచనామా రాసి నేరస్తుల వద్ద గల రెండు లగేజ్ బ్యాగులను అందులోని 32 కేజీల గంజాయిని, నేరస్తుల వద్ద నుండి రెండు సెల్ ఫోన్ లను వారి ప్రయాణ టికెట్లు, ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎస్సై అట్టి నేరస్తులను మరియు కేసు ప్రాపర్టీని తీసుకొని వచ్చి ఎస్.హెచ్.ఓ ఆర్పీఎస్ కాజీపేటకి తగు చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా ఎస్.హెచ్.ఓ ఆర్పిఎస్ కాజిపేట్ క్రైమ్ నం. 107/2025 యూ/ఎస్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20 (బి) (%ఱఱ%) (సి) అఫ్ ఎన్డిపిఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎ 4 బీరాజ్, మోహన, గజపతి, ఒడిశా స్టేట్ (అబ్స్కాండింగ్), అలెక్స్ థానే, మహారాష్ట్ర స్టేట్ (అబ్స్కాండింగ్) అట్టి నేరస్తులు ఎ -1 నుండి ఎ -3 లను వి నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ కాజిపేట్ అరెస్టు చేసి, చట్టపరమైన ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తర్వాత వారిని జ్యుడీషియల్ రిమాండ్ కోసం గౌరవనీయ కోర్టు ముందు హాజరుపరిచినారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభగనపర్చిన వి నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ రైల్వే పోలీస్ కాజిపేట్, ఎం అభినవ్ ఎస్ఐఆర్పి కాజిపేట్ ఆర్పిఎస్, వారి సిబ్బందిని శ్రీమతి జి చందన దీప్తి ఐపీఎస్ ఎస్పీ రైల్వే, టి కృపాకర్ డిఎస్పి కాజిపేట్ రైల్వే లు అభినందించారు.



## ఎస్సీ,ఎస్టీ కేసుల్లో సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలు, తీసుకున్న చర్యలు, పరిహారం తదితర అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు వెల్లడించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహిస్తామన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ఎజెండాలో పొందుపర్చుతామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఈవి శ్రీనివాస్ రావు, చుంచు రాజేందర్, సింగారపు రవిప్రసాద్, హరి జవహర్ లాల్, రడపాక పరంజ్యోతి, ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఏసిపిలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలో 23-08-2028, శనివారం రోజున బయ్యారం మండలం పెంకు తండాకు చెందిన దరావత్ రమేష్ అనే వ్యక్తి తనకు వ్యక్తిగతంగా పరిచయం ఉన్న మహబూబాబాద్ సిపిఐ కాలనీకి చెందిన మహిళను తనయొక్క టూ వీలర్ పై ఎక్కించుకొని మహబూబాబాద్ నుండి కురవికి తీసుకెళ్తుండగా స్థానిక సాలార్ తండ సమీపంలో వారి ఇరువురికి వాగ్వాదం పెరగడంవల్ల, తాను నడుపుతున్న బండిని అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల, వెనుక కూర్చున్న మహిళ బండిపై నుండి క్రిందపడగా ఆ మహిళకు తీవ్రగాయాలు అయినవి వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 28న మరణించగా, మహిళా మృతికి కారణమైన నిందితున్ని ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడమైనదని.

## రూ.56 లక్షల జీహెచ్ఎంసీ నిధులు కాజేసిన మహిళా కంప్యూటర్ ఆపరేటర్

జీహెచ్ఎంసీలో క్రమక్రమంగా బయటపడుతున్న అవినీతి బాగోతాలు.

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**




శేరిలింగంపల్లి జోన్‌లోని చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో పౌర సేవ కేంద్రాల్లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సుభాషిణి అనే మహిళ. ట్రేడ్ లైసెన్స్, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తి పన్ను దరఖాస్తుల స్వీకరణ వంటి పనులకు ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులు జీహెచ్ఎంసీ ఖజానాలో జమ చేయలేదని తేల్చిన ఆడిటర్లు. 2024%-%25 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు రూ.56 లక్షలు కాజేసినట్టు నిర్ధారించిన ఆడిట్ అధికారులు. ఆడిట్ జరుగుతుందని తెలిసి విధులకు హాజరు కాకపోవడంతో, ఆమెను బలవంతంగా కార్యాలయానికి రప్పించిన ఉన్నతాధికారులు. నిధులు కాజేసినట్టు అంగీకరించి, కేవలం ఒక్క రోజులోనే జీహెచ్ఎంసీ ఖాతాలో రూ.56 లక్షలు జమ చేసిన మహిళా ఆపరేటర్ సుభాషిణి.

## వార్షిక తనిఖీల్లో భాగంగా నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్





**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

నెల్లికుదురు పోలీసు స్టేషన్ కు చేరుకున్న ఎస్పీ పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంలో ఎస్పీ స్వయంగా మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పనిచేసే పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నెల్లికుదురు పిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ ప్రారంభించారు. వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని, పోలీస్ స్టేషన్ వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లను ఆదేశించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , డిసిఆర్బి సీఐ సత్యనారాయణ, సీఐ టీ గణేష్, ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కే.యూ డిగ్రీ ఇన్స్టంట్ పరీక్షలు వాయిదా

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

భారీ వర్షాల కారణంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో ఆగస్ట్ 29 (శుక్రవారం)న జరగాల్సిన డిగ్రీ ఇన్స్టంట్ పరీక్షలు సెప్టెంబర్ 2 (మంగళవారం)కి వాయిదా వేయబడినట్లు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాలు మరియు పరీక్ష సమయాలలో ఎటువంటి మార్పులు లేవని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చుwww.kakatiya.ac.in అయన తెలిపారు.

## గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు స్కిల్, టెక్నికల్ సైన్స్ విద్య బోధించాలి






**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమైన సాంకేతిక పరమైన జ్ఞానం, నైపుణ్యాలను సాధించేలా, నూతన ఆవిష్కరణలు వెలికి తీసేలా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ మండలంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో బుక్ అండ్ డిజిటల్ లెర్నింగ్ ఫర్ అటల్ పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన భౌతిక గణిత శాస్త్ర సబ్జెక్టుల ఉపాధ్యాయులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు 21 శతాబ్దానికి తగిన నైపుణ్యాలు జ్ఞానం పొంది భవిష్యత్తు విద్యకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. విద్యాశాఖ, ఫైజామ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులను సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమీకు మానిటరింగ్ అధికారి సృజన్ తేజ, కోర్స్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్స్ ప్రభు, సురేష్ గణేష్ సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓబుళాపురం కేసులో సుప్రీంలో శ్రీలక్ష్మి పిటిషన్

### హైకోర్టు ఆదేశాలపై స్టే విధించిన సుప్రీం

**న్యూఢిల్లీ,ఆగస్ట్29(జై భీమ్ న్యూస్):**

ఓబుళాపురం అక్రమ మైనింగ్ వ్యవహారంపై ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కేసులో మరోసారి వాదనలు విని నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో వాదనల అనంతరం.. ఇటీవల హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని, ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

# జర్నలిస్టులు సమాజహితం కోసం పనిచేయాలి

**సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జర్నలిస్టులుగా సమాజహితం కోసం పనిచేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలు అన్నారు. అధికారిక పర్యటన నిమిత్తం వరంగల్ కు విచ్చేసిన పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం జరిగింది. క్లబ్ కు వచ్చిన సీనియర్ జర్నలిస్టులైన సమాచార కమీషనర్లు క్లబ్ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, గొకారపు శ్యాం, యంసాని శ్రీనివాస్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా, బలవారి విజయ్ రాజ్, యూనియన్ల నేతలు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వల్లాల వెంకటరమణ, గడ్డం కేశవమూర్తి, పెండెం వేణుమాధవ్, ఎం అరుణ్, బూరం ప్రశాంత్, నల్లాల బుచ్చిరెడ్డి, విద్యాసాగర్ పలువురు సీనియర్ జర్నలిస్టులు హాజరయ్యారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా పరిధిలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో శుక్రవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా క్షుణంగా పరిశీలించాలని కోరారు. ఓటర్ల జాబితాలోని తప్పులను స్థానిక బీఎల్వోల దృష్టి తీసుకెళ్లి సవరణలు జరిగే విధంగా చూడాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని నూతన ఓటర్ల వివరాలను సరిచూసి, వారిని కలిసే ప్రయత్నం చేయాలని అన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరగుతోందని, ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను, వాటిని అమలు చేయకపోవడాన్ని వివరించాలని సూచించారు. కేసీఆర్ 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానాన్ని, 10 ఏండ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకున్నా, పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీలోని అందరిని కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం వచ్చేలా ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ని కోరుకుంటున్నారని, ఈ అవకాశాన్ని పార్టీ శ్రేణులు వినియోగించుకోవాలని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటున్న బీఆర్ఎస్ శ్రేణులు నేటి నుంచి స్థానిక ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు మరింత ఐక్యంగా, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# ఘనంగా అరవింద న్యూరో డయాగ్నోస్టిక్ సెంటర్ అరవ వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవ వేడుకలను ప్రారంభించిన డాక్టర్ తెలుగు రామకృష్ణ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



బాలసముద్రం రోడ్డు బస్టాండ్ సర్కిల్, రాడార్ డయాగ్నొస్టిక్ సెంటర్ పక్కన గల అరవింద న్యూరో అండ్ డయాగ్నస్టిక్ సెంటర్లో ఆరవ వార్షికోత్సవ వేడుకలు గురువారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ హాస్పిటల్ హెడ్ డాక్టర్ తెలుగు రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై వార్షికోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు మా హాస్పిటల్ ను ఆదరిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లను మా కుటుంబ సభ్యులు లాగా చూసుకుంటూ కార్పొరేట్ వైద్యం అందిస్తూ,రోగులకు మంచి చేయాలనే సదుద్దేశంతో అతి తక్కువ ధరలలో న్యూరో సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. మా హాస్పిటల్ రోగుల కోసం ప్రతిరోజు ఉదయం 10:00 నుండి రాత్రి 8 గంటల గంటల వరకు చూడడం జరుగుతుందని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తెలుగు రామకృష్ణ, డాక్టర్ పిల్లి సృజన, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉంటే కరచాలనం వద్దు

**తెలంగాణ ఆరోగ్యశాఖ అడ్వైజరీ**

**ఉష్ణోగ్రతలు తగ్గడం, తేమ పెరగడం ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్న ఆరోగ్య శాఖ**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణలో వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలతో తెలంగాణ ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్ర వ్యాప్తంగా తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, రాబోయే రెండు రోజులు పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించడంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పలు ముఖ్య సూచనలు చేసింది.

**అడ్వైజరీని విడుదల చేసిన డైరెక్టర్..**

వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతల హెచ్చు, తగ్గులు, తేమ పెరగడం ద్వారా సీజనల్ వ్యాధులు, నీరు, గాలి ద్వారా సంక్రమించే వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ తెలంగాణ ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా.బి.రవీందర్ నాయక్ ఓ అడ్వైజరీని ప్రజలకు విడుదల చేశారు.

**దోమలతో జాగ్రత్త!..**

మలేరియా, చికున్ గున్యా, డెంగీ వ్యాధుల బారినపడకుండా ఉండాలంటే దోమలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమల బెడద నుంచి కాపాడుకొనేందుకు ఇంట్లో తలుపులు, స్క్రీన్‌లు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోండి. ముందు జాగ్రత్త చర్యగా దోమల నివారణకు మందులను ఉపయోగించాలి. నీరు ఎక్కడికక్కడ నిల్వకాకుండా మీ ఇంటికి సమీపంలోని డ్రెయిన్‌లను శుభ్రంగా ఉంచుకోవాలి.

**చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి..**

ఇంటి వద్ద సెప్టిక్ ట్యాంక్‌లను మెష్(జాలీ)లతో కవర్ చేసుకోవడం ద్వారా దోమల పెరుగుదలకు సమర్థవంతంగా అడ్డుకట్ట వేయొచ్చు. మీ ఇంటిచుట్టూ నిలిచే వరద నీటిని తొలగించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే లాంటి పద్ధతి పాటించండి. నీటి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించేందుకు తాగునీటిని కాచి వడపోసి చల్లార్చిన తర్వాత తాగండి. భోజనానికి ముందు, తర్వాత తప్పనిసరిగా చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఈ సీజన్‌లో ముఖ్యంగా బయట దొరికే ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది.

**కరచాలనం వద్దు..**

గాలి ద్వారా సంక్రమించే ఇన్‌ఫెక్షన్లు, వైరల్ జ్వరాల పట్ల చాలా అప్రమత్తంగా ఉండండి. అనారోగ్యంతో ఉన్నవారితో గానీ, మీకు అనారోగ్యం ఉన్నా వేరే వ్యక్తులతో కరచాలనం చేయొద్దు. ఇన్‌ఫెక్షన్ల దాడి నుంచి కాపాడుకోవడానికి హ్యాండ్ శానిటైజర్లను వాడండి. తుమ్మినప్పుడు లేదా దగ్గిన సమయాల్లో మీ చేతి రుమాలును అడ్డంగా వాడండి. ఎవరికైనా దగ్గుతో కూడిన జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స తీసుకోండి.

**ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక బెడ్స్, ఔషధాలు అందుబాటులో...**

ఆరోగ్యం పట్ల అత్యవసర పరిస్థితి తలెత్తితే 108కి ఫోన్? చేసి వైద్య సేవలు పొందండి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రభుత్వం అన్ని ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక బెడ్స్, ఐవీ ఫ్లూయిడ్స్, అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచడం ద్వారా వైద్య, ఆరోగ్యశాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. అలాగే, జీఎన్?ఎంలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద మందులు, ఓఆర్ఎస్ సాచెట్స్ అందుబాటులో ఉన్నాయని ప్రజారోగ్య డైరెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని తెలంగాణ మైనారిటీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలతో పాటు నయీమ్ నగర్ లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ కళాశాల వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హంటర్ రోడ్డు లోని తెలంగాణ మైనారిటీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్ లను సందర్శించి అక్కడి నిత్యావసరాలను పరిశీలించారు. వంట చేస్తుండగా పరిశీలించి ఏం వండుతున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, డార్మెట్రీలలో సౌకర్యాలను పరిశీలించారు. లైబ్రరీలో పుస్తకాలు ఉన్నాయని కలెక్టర్ ఉపాధ్యాయినులను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించే ఆర్ బి ఎస్ కే బృందం ఎప్పుడెప్పుడు వస్తుంటారని అడిగి తెలుసుకున్నారు. గత నెలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు, ఎస్ ఏ టెస్ట్ లో మార్కుల లిస్టును కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పదో తరగతి గదిని సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఫుడ్ ఎలా ఉంటుందని, హాస్టల్లో వసతులు, ఎడ్యుకేషన్ ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో వచ్చిన రిజల్ట్స్ గురించి ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థినుల ఉద్దేశించి మీ లక్ష్యాలేంటి అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయినులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినుల విద్యా, ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ నీరజారెడ్డి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమకొండ నయీమ్ నగర్ లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ రూమ్ కిచెన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, నిబంధనల మేరకు వసతులు ఉండాలన్నారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన వసతులు కల్పించకుంటే, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. లక్ష్మణ్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఉదయశ్రీ పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

పాత్ ఫైండర్ విద్యాసంస్థలో తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు కవిత్వం, ప్రసంగం, పాటలు, నృత్యాలు ప్రదర్శించి భాష మహత్యాన్ని తెలియజేశారు. తెలుగు తల్లిని స్మరించుకుంటూ భాషా పరిరక్షణలో అందరూ కృషి చేయాలంటూ ఉపాధ్యాయులు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు విభిన్న క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజయులైన విద్యార్థులకు బహుమతులు అందజేయబడినవి. క్రీడల ద్వారా శారీరక, మానసిక అభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుభనుద్దీన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు చురుకుగా పాల్గొన్నారు.

# పాఠశాలలో నీటి వృధాపై అవగాహన కార్యక్రమం



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండలంలోని ఒంటిమామిడిపల్లి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో ఆడేపు.విక్రమ్ ఆధ్వర్యంలో నీటి వృధా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు.విక్రమ్ మాట్లాడుతూ నీరు ప్రాణాధారం, నీటిని వృధా చేస్తే భవిష్యత్ తరాలకు ఈ భూమండలం ఎడారిగా మారుతుంది. ప్రతి నీటి బొట్టు నిల్వ చేయడం ద్వారా మనం భవిష్యత్తును కరువు కాటకాల నుండి కాపాడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు జీవ శాస్త్ర ఉపాధ్యయులు శ్రీనివాస్ గారు,పేరెంట్ కమిటీ చైర్మన్ మోహన్, ఆరే అశోక్, కొట్టే రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అభిమాని పట్ల చిరు ఆప్యాయత









## ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ

మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా, తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది.ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు - నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు- , అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.




## అఖండ-2 విడుదల మరింత ఆలస్యం


విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.




## నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.

## శివాజీ మూవీలో అందుకే విలన్‌గా నటించలేదు: సత్యరాజ్




తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్శియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్యరాజ్ తప్పుకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్యరాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందించాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడించాడు.శివాజీ సినిమా నేను ఒప్పుకోకపోవడానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పుడప్పుడే మొదలైంది. అప్పుడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు. నేను అప్పుడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం మీడియాలో చాలా రూమర్లు వచ్చాయి. కానీ అవేవి నిజం కాదు. అంటూ సత్యరాజ్ చెప్పుకొచ్చాడు. దాదాపు 38 ఏళ్ల తర్వాత రజనీ, సత్యరాజ్ కలిసి 'కూలీ' సినిమాలో నటించారు. ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM